# హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్‌ను నిలదీయండి

## ఈవీఎంల కమిషనింగ్ పరిశీలించిన కలెక్టర్



ఈవీఎంల కమిషనింగ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మే 6 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరుగుతున్న ఈవీఎంల కమిషనరింగ్ ప్రక్రియను కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం అత్యంత పకడ్బందీగా, ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క ఈవీఎం కమిషనింగ్‌కు ఎంత సమయం పడుతుంది, ఎంత మంది సిబ్బందిని కేటాయించారు, తదితర వివరాలను అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల కమిషనింగ్ కీలకం అని, కమిషనింగ్ చేసిన వాటికి మాక్‌పోల్ చేయాలన్నారు. కమిషనింగ్‌లో ఏదైనా సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బందికి, మాస్టర్ ట్రైనర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.

## ఈవీఎంల భద్రతను పటిష్టం చేయండి



ఈవీఎంలను తనిఖీ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వీపీ గౌతమ్

అశ్వారావుపేట, మే 6: ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంల భద్రతను పటిష్టం చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. అశ్వారావుపేట సెగ్మెంట్‌లో ఈవీఎం యంత్రాలు, వీవీ పాట్ల కమిషనింగ్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియ నిర్వాహణకు చేపడుతున్న తీరును అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వేణుగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ పీ కృష్ణప్రసాద్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## జూన్ 3 నుంచి టెన్త్ అడ్వాన్స్ పరీక్షలు

అశ్వారావుపేట టౌన్, మే 6: టెన్త్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పీ హరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ఆమె సూచించారు.

## రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, మే 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలోని అంతరాలయంలో మూలవరులకు అర్చకులు సోమవారం ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

## భద్రాద్రి కవికి సత్కారం

భద్రాచలం, మే 6! భద్రాచలం పట్టణానికి చెందిన కవి పేరిశెట్టి బాబును పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన శ్రీ గౌతమేశ్వర సాహితీ సంస్థ సన్మానించి, 'సాహితీ శేఖర' బిరుదును, 'స్ఫూర్తి శిఖరం' పేరుతో అవార్డును ప్రదానం చేసింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, పిట్టల రవిబాబు, పురం మంగ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

భద్రాచలం, మే 6: 'కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం, సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం' పేరుతో రూపొందించిన రెండు పేజీల కరపత్రాన్ని 'పాస్' రాష్ట్ర అధ్యక్షుడు సంగని మల్లేశ్వర్ సోమవారం భద్రాచలంలో ఆవిష్కరించారు. ప్రజావ్యతిరేక బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. వివిధ సంస్థలు–సంఘాల బాధ్యులు డాక్టర్ గట్టి ఎల్లయ్య, తిప్పన సిద్ధులు, అప్పని సతీష్, బొలిశెట్టి రంగారావు, కుంచాల రాజారాం, మేడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

టేకులపల్లి, మే 6: మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేశ్ ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరగాలని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఎవరైనా అవంతరాలు కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బోడు, టేకులపల్లి ఎస్సైలు శ్రీకాంత్, సైదా రవూఫ్, ఏఎస్సై బీల్యానాయక్, పోలీస్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్, సెంట్రల్ టీం పాల్గొన్నారు.

చర్ల, మే 6: ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు వేయాలన్న సందేశంతో సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్, స్థానిక పోలీస్ సిబ్బంది సోమవారం చర్లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ సెంటర్, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ ఈ ఫ్లాగ్ మార్చ్ సాగింది.

## దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, మే 6 : తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిభ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఒకసారి వినియోగించి పారవేసిన ప్లాస్టిక్ నిషేధం, నీటి పొదుపు, వాయు కాలుష్య నియంత్రణ, వ్యర్థ పదార్థాల నిర్వహణ విభాగాల్లో విశేష కృషిచేస్తున్న సంస్థలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, కాలేజీలు, స్వచ్ఛంద సంస్థలకు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పర్యావరణ దినోత్సవం బహుమతులను ప్రదానం చేయనున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తులను అందజేయాలని, మరింత సమాచారం కోసం 9849908831, 9177303127 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616



చంద్రుగొండ రోడ్ షోలో మాట్లాడుతున్న నామా



లక్ష్మీదేవిపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పాల్వంచ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

చంద్రుగొండ, మే 6: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, గద్దెనెక్కాక ఎందుకు అమలు చేయలేదో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కోరారు. చంద్రుగొండలో సోమవారం రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. తాను ఖమ్మం స్థానికుడినని, కాంగ్రెస్ అభ్యర్థి స్థానికేతరుడని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు పెరిగాయని, సాగునీళ్లు–రైతుబంధు–రుణమాఫీ అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఇవన్నీ ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో ఆ పార్టీ నాయకులను నిగ్గదీసి ప్రశ్నించాలని కోరారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కూరాకుల నాగమణి, వగ్గెల పూజ, సున్నం నాగమణి, కొణకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, నరుకుళ్ల సత్యనారాయణ, భూపతి రమేష్, సూర వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్‌రావు, గాదె లింగయ్య, కళ్లెం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజన్‌రావు, గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, చీదెళ్ల పవన్‌కుమార్, చాపలమడుగు రామరాజు, రాందాసు, సత్తి నాగేశ్వరరావు, ఉన్నం నాగరాజు, మద్దిరాల చిన్ని పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, మే 6: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు సోమవారం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఎంపీగా తాను అందించిన సేవలను వివరించారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, నాయకులు భారత లాలమ్మ, అయిలూరి కృష్ణారెడ్డి, నాయకులు సున్నం నాగమణి, వగ్గెల పూజ, కూరాకుల నాగభూషణం, బోయినపల్లి సుధాకర్‌రావు, మామిళ్లపల్లి రామారావు, కొత్తూరి వెంకటేశ్వరావు, నర్సారెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో ఎంపీ నామా విజయాన్ని కాంక్షిస్తూ ఉపాధి హామీ పథకం పనుల వద్ద ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### లక్ష్మీదేవిపల్లి, మండలంలో..

లక్ష్మీదేవిపల్లి, మే 6 : ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ, అశోక్‌నగర్ పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, గుర్రం బాబురావు, కొల్లు కొండల్‌రావు, కొల్లు సంపత్‌కుమార్, సంతోష్కుమార్, పావని, రజని, చిట్టెమ్మ, రాణి, సీతమ్మ, రేణుక, లావణ్య, విజయలక్ష్మి, నాగమ్మ, జ్యోతి,సునీత, ఎల్లమ్మ, సరోజినిపాల్గొన్నారు.

### సుజాతనగర్ మండలంలో..

కొత్తగూడెం టౌన్, మే 6 : సుజాతనగర్ మండలంలో కొత్తగూడెం డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, భూక్యా విజయలక్ష్మి, పెద్దమల్ల నరేంద్రకుమార్, మాజీ సర్పంచులు బానోత్ లక్ష్మణ్, ఇరాని, బూరుగు కృష్ణచైతన్య, ఆంగోత్ గంగా, రాందాస్, శ్యాంసుందర్‌రెడ్డి, కనుకుంట్ల నిర్మల పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఓటును కారు గుర్తుపై వేసి నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### పాల్వంచలో..

పాల్వంచ, మే 6 : మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నవభారత్ 9వ బూత్‌లో బీఆర్ఎస్ నాయకులు నామా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరిటాల, భూక్యా వీరన్న, సుబ్బారావు, రమేశ్, రాంబాబు, శంకర్, వీరస్వామి, దినేష్, యాకేష్, హరి, కౌశిక్, గణేష్, కమలాకర్, రఘు, శేఖర్, నూనావత్ సురేష్, కుమార్, సత్యం, నక్క నరసింహారావు, నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

### కొత్తగూడెంలో...

కొత్తగూడెం అర్బన్, మే 6 : కొత్తగూడెం పట్టణంలోని 5వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి నామాను గెలిపించాలని అభ్యర్థించారు. తలుగు అశోక్, మున్నా, కేకే, ఈశ్వర్, బుడ్డి, హమీద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ములకలపల్లి మండలంలో..

ములకలపల్లి, మే 6: ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఖతం అవుతుందని జడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. సోమవారం మండలంలో ఉపాధి హామీ పథకం పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీయలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెహ్రమని, నాయకులు పుష్పాల హనుమంతు, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, ఐతం రాజు, నాగేశ్వరావు, సున్నం బాబురావు, రవి, శేషు, పాల్గొన్నారు.

### జూలూరుపాడు మండలంలో..

జూలూరుపాడు, మే 6 : అసెంబ్లీ ఎన్నికల్లో ఉచిత హామీలతో మహిళలు, రైతులు, నిరుద్యోగులను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్లీ మాయమాటలతో గ్రామాల్లోకి వస్తున్నారని, వారిపై తిరగబడాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలను, రుణమాఫీ పేరుతో రైతులను, చేయూత పేరుతో పింఛన్‌దారులను ఇలా ప్రతి ఒక్కరినీ మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తిరిగి వాళ్లమాటలు నమ్మితే ప్రజలు మళ్లీ మోసపోవాల్సి వస్తదని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి తెలంగాణ సంక్షేమం కోసం పనిచేసిన వారికే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, ఎన్నికల ఇన్‌చార్జి ఆర్‌జేసీ కృష్ణ, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం, జిల్లా అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు, జడ్పీటీసీ భూక్యా కళావతి, నాయకులు సత్యనారాయణ, కృష్ణమూర్తి, వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెం అర్బన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ములకలపల్లి: కూలీలతో మాట్లాడుతున్న జడ్పీటీసీ సున్నం నాగమణి

## బీఆర్ఎస్ అభ్యర్థి కవితను గెలిపించాలని ప్రచారం



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, బీఆర్ఎస్ శ్రేణులు

ఇల్లెందు, మే 6: మహబుబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం పట్టణంలోని 15, 16, 17 వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలవికాని అనేక హామీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి గెలిచిన తర్వాత మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి కవితను గెలిపించాల్సిన అవసం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు దిండిగాల రాజేందర్, ఎస్ రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేశ్, సాతాల హరికృష్ణ, పాలడుగు రాజశేఖర్, కౌన్సిలర్లు జేకే శ్రీను, లలిత శారద, పాబోలు స్వాతి, కటకం పద్మావతి, సిలివేరి అనిత, ఎస్‌డి.ఆజాం, వాంకుడోత్ తారాపాల్గొన్నారు.

### ఏజెన్సీలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

చర్ల, మే 6: బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు భద్రాచలం డివిజన్‌లోని మారుమూల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆర్.కొత్తగూడెం, కొయ్యూరు, లింగాపురం గ్రామాల్లో సోమవారం ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ఎంపీపీ గీద కోదండరామయ్య, నాయకులు దొడ్డి తాతారావు, కాకి అనిల్, అజీజ్, చింతా నాగబాబు, గొర్ల రాజబాబు, తుర్రం రవికుమార్, పంజా రాజు, ఇరప వసంత్, తోటమల్ల రవికుమార్ పాల్గొన్నారు.



చర్ల : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 'మలేరియా పారాసైట్'పై అవగాహన



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

టేకులపల్లి, మే 6: జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు మండలంలో వలస ఆదివాసీసి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా పారాసైట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండలంలోని సులానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దినేశ్ ఆధ్వర్యంలో వలస ఆదివాసీ గొత్తి కోయల నివాసాలైన చింతోనిచెలక గ్రామ పంచాయతీ నాగారపు జోగు, గంగారం గ్రామ పంచాయతీ సిద్దారం మొట్లగూడెం గ్రామాల్లో రానున్న వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై, మలేరియా పారాసైట్‌ని ఆదివాసీలకు అవగాహన కల్పించారు. అనంతరం శిబిరంలో 96మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున మంచినీరు ఎక్కువగా తాగాలని, ఓఆర్ఎస్ తాగాలన్నారు. కార్యక్రమంలో ఇల్లెందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శైలజ, సిబ్బంది మానస, స్రవంతి, ధనసరి రాంబాబు, ఆశ కార్యకర్తలు రమాదేవి, సారక్క, కవిత,లక్ష్మి పాల్గొన్నారు

## మూడుసార్లు ఎదురుకాల్పులు అబద్ధం!

- ప్రజలపై ఫాసిస్టు దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- మావోయిస్టు పార్టీ దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో లేఖ

కొత్తగూడెం క్రైం, మే 6 : గత మూడ్రోజుల క్రితం సుక్మా జిల్లాలో మూడుసార్లు ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీస్ అధికారులు విడుదల చేసిన వార్త అవాస్తవమని మావోయిస్టు పార్టీ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగా పేరుతో సోమవారం లేఖ విడుదలైంది. ఈ నెల 3వ తేదీన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని రాయగూడ–చిన్నబోడ్కల్, తదితర గ్రామాలపై పోలీస్ బలగాలు దాడి చేసి అమాయక గ్రామస్తులపై దాడులు, దోపిడి, అక్రమ అరెస్టులు చేసిన తీరు ఖండిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. మీడియా ద్వారా పోలీస్ అధికారులు మూడుసార్లు ఎదురుకాల్పులు జరిగినట్లు చిత్రీకరిస్తూ, ఇదొక పెద్ద విజయవంతమైన ఆపరేషన్‌గా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఆ ప్రాంతంలో ఎలాంటి కాల్పుల ఘటన జరగలేదని స్పష్టం చేస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ల పేరుతో 47మందికి పైగా నిరాయుధులైన అమాయక ఆదివాసీలను వారి ఇళ్ల నుంచి తీసుకెళ్లారని, వారి ఆచూకీ కూడా ఇప్పటివరకు పోలీసులు ధ్రువీకరించలేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచలన మేరకు పోలీసు ఉన్నతాధికారులు ఆపరేషన్ 'కాగర్' పేరుతో విప్లవోద్యమాన్ని అనిచివేసే దిశగా పావులు కదుపుతున్నారన్నారు. గ్రమాలపై దాడులు, బూటకపు ఎన్‌కౌంటర్లలో తమ పార్టీ కార్యకర్తలను దారుణంగా హమార్చడం, పెద్దసంఖ్యలో అమాయకులను అక్రమంగా అరెస్టు చేయడం, మహిళలపై అఘాయిత్యాలు, దాడులు, లూటీలు వంటిల ఘటనలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. మావోయిస్టు ఉద్యమ నిర్మూలన పేరుతో ప్రజలపై పాశవిక దాడులు చేస్తూ మానసిక యుద్ధం చేస్తున్నారని, ఫాసిస్ట్ బీజేపీ పాలనలో ప్రజలపై జరుగుతున్న అమానవీయ దాడులను బహిర్గతం చేయాలని ప్రగతిశీల శక్తులకు విన్నవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## చోరీకి గురైన సొత్తు రికవరీ

రామవరం, మే 6 : సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 షాఫ్టు వెంకటేష్ ఖని పరిధిలో ఉన్న మెయిన్ ఇంక్లైన్‌లో మొదటి షిఫ్టులో సుమారు 75 కిలోల హాలర్ డ్రం కప్పింగ్ బ్రోస్ చోరీకి గురైంది. ఈ విషయంపై ఫిర్యాదు అందిన 72 గంటల్లోనే స్పెషల్ టీం రికవరీ చేసింది. స్పెషల్ టీమ్‌కు వచ్చిన సమాచారం మేరకు గరిమెళ్లపాడు ఏరియాలో సోమవారం కాపుకాసి పట్టుకున్నారు. ఈ రికవరిలో యాక్టింగ్ జమేదార్ కే.కుమార్, స్పెషల్ టీం లక్ష్మణ్‌రావు, మల్లికార్జున్‌రావు చాకచక్యంగా వ్యవహరించి దొంగతనం జరిగిన బ్రాస్‌ని పట్టుకున్నారు. ఈ టీమ్‌ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ప్రత్యేకంగా అభినందించారు.

## కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అశ్వారావుపేట రూరల్, మే 6: ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికెళ్లి గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జిల్లా కోశాధికారి యూఎస్ ప్రకాశ్‌రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్ సూచించారు. సోమవారం మండలంలోని నారంవారిగూడెం, నారంవారిగూడెం కాలనీ, అచ్యుతాపురం, మద్దికొండ, జమ్మిగూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, వాగొడ్డుగూడెం, గుర్రాలచెరువు, పాపిడిగూడెం, కన్నాయిగూడెం, కావడిగుండ్ల గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీలతో సమావేశమై ప్రచారంపై పలు సూచనలు చేశారు. ప్రజలను అమలు కాని వాగ్దాలతో మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వారు ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జేకేవీ రమణారావు, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, అంకత మల్లికార్జునరావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో రుద్రహోమం

పాల్వంచ రూరల్, మే 6 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని సోమవారం రుద్ర హోమం నిర్వహించారు. ఈవో సుదర్శన్, అర్చకులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు

కొత్తగూడెం టౌన్, మే 6: వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివనాయక్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. పాల్వంచ బాంబేకాలనీకి చెందిన జ్యోతికి 2010 సెప్టెంబర్ 13న డోర్నకల్‌కు చెందిన మైసారపు వినయ్‌కుమార్ (ఆర్మీ ఉద్యోగి)తో వివాహం జరిగింది. ఆ సమయంలో రూ.మూడున్నర లక్షల కట్నం, రూ.50 వేల విలువైన గృహోపకరణాలు, మూడు తులాలు బంగారం ఇచ్చారు. ఆ తర్వాత తరచూ గొడవలు సృష్టిస్తూ తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని, అదనపు కట్నం కోసం బెదించాడని భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టించినా అతని తీరులో మార్పు రాలేదు. ఈ విషయంపై అప్పటి పాల్వంచ ఏఎస్సై మహ్మద్ ఇస్మాయిల్ కేసు నమోదు చేయగా అప్పటి ప్రొబేషనల్ డీఎస్పీ నరసింహారావు కేసు దర్యాప్తు చేశారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. వినయ్‌కుమార్‌పై నేరం రుజువైనదిగా కోర్టు భావించి ఆరునెలల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ లావణ్య వాదించారు.

## అక్రమ మద్యం పట్టివేత

అశ్వాపురం, మే 6: మండలంలోని చింతిర్యాల క్రాస్ రోడ్ వద్ద మద్యం రాసాల సతీష్ బెల్ట్ షాపుపై ఎన్నికల అధికారులు సోమవారం దాడి చేశారు. రూ.18,200 విలువైన 112 బీర్ బాటిళ్లను స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

టేకులపల్లి, మే 6: అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన టేకులపల్లిలో చోటు చేసుకున్నది. ఎస్సై సైదా రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం... టేకులపల్లికి చెందిన భూక్యా లాలు, అమెడ నాగభూషణం రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు లాలు ఇంటిలో తనిఖీ చేయగా 29 సంచుల్లో 8.70 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రూ. 60వేలు పట్టివేత

టేకులపల్లి, మే 6: పార్లమెంట్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రూ.60వేలు పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన ఘటన మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకున్నది. టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కోయగూడెం గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరబాబు రూ.60వేలు తీసుకెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసి ఎఫ్ఎస్‌టీంకు అప్పజెప్పామని ఎస్సై తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య


అశ్వారావుపేట, మే 6: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మాలోత్ ప్రసాద్ (35) ఆరు నెలలుగా పచ్చ కామెర్లతో బాధపడుతున్నాడు. ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోవటంతో మనస్థాపం చెంది ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య దేవీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

## '13న ఓటర్లకు ర్యాపిడో ఉచిత రైడ్‌లు'

సిటీ బ్యూరో, మే 6 (నమస్తే తెలంగాణ): ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు వెళ్లే వారికి ఆ రోజు తాము ఉచిత రైడ్లు అందిస్తామని ఆన్‌లైన్ ట్యాక్సీ సేవల సంస్థ ర్యాపిడో ప్రతినిధి పవన్ గుంటుపల్లి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పటిష్టం చేయాలనే దృఢ సంకల్పంతో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ వంటి ప్రధాన నగరాల్లో ఆ రోజు ఈ ఉచిత రైడ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. పోలింగ్ రోజున 'ఓట్ నౌ' అనే కోడ్‌ను ఉపయోగించి ర్యాపిడో యాప్‌లో ఈ ఉచిత రైడ్‌లను పొందవచ్చని సూచించారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఆటో, క్యాబ్‌లలో కూడా ఉచిత రైడ్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు.

## ఒక్క బండిపై మూడు హెల్మెట్లు

ఈ చిత్రం చూడండి.. బైక్‌పై ఒక్కరు హెల్మెట్ పెట్టుకోవాలంటేనే ఇబ్బంది పడతారు. అలాంటిది ఏకంగా ముగ్గురూ హెల్మెట్లు ధరించారు. ఎండ నుంచి రక్షణ కోసం ఓ మహిళ తన ఇద్దరు కూతుర్లతో సహ తాను హెల్మెట్ ధరించి స్కూటీపై లక్ష్మీదేవిపల్లిలో రోడ్డుపైకి వచ్చింది. దీంతో ఇది చూసిన వారంతా ఆసక్తిగా తిలకించారు.
- లక్ష్మీదేవిపల్లి, మే 6



స్కూటీపై వెళ్తున్న ముగ్గురు హెల్మెట్ ధరించిన దృశ్యం